# కుందేలు మరియు సింహం

అనగనగా ఒక అడవిలో ఒక సింహం ఉండేది. అది అన్ని జంతువులకు రాజుగా ఉండేది. ఆ సింహం చాలా జంతువులను చంపి తినేది.అందుకే ఆ జంతువులన్నీ భయపడేవి.

ఒక రోజు ఆ జంతువులు అన్ని కలిసి ఒక సమావేశం పెట్టుకున్నాయి.అక్కడికి ఒక కుందేలు కూడా వచ్చింది. అది చాలా తెలివైనది.అది ఒక ప్లాన్ ను చెప్పింది. అన్ని జంతువులు, సింహం దగ్గరికి వెళ్లాయి. అవి సింహంతో- మేము ప్రతీ రోజు ఒక జంతువును నీ దగ్గరికి పంపిస్తాం" అని అన్నాయి. దానికి సింహం సరే అన్నది.

ఒక రోజు కుందేలు వంతు వచ్చింది.అది సింహం దగ్గరికి చాలా ఆలస్యంగా చేరుకుంది. ఆ సింహం చాలా కోపంకి వచ్చి, ఎందుకు ఆలస్యం అయింది అని అడిగింది.అప్పుడు ఆ కుందేలు-"నేను వచ్చే దారిలో మరొక సింహం నన్ను అడ్డగించింది" అని అన్నది.

ఆ సింహం ఎక్కడ ఉందో చూపించమని అన్నది. కుందేలు, ఆ సింహంను ఒక బావి దగ్గరికి తీసుకొని వెళ్ళింది. సింహం, నీటిలో దాని ప్రతిబింబాన్ని చూసి, మరొక సింహంగా భావించింది. వెంటనే సింహం బావిలోకి దూకింది. చనిపోయింది. అన్ని జంతువులు సింహం బాధ పోయినందుకు చాలా సంతోషించాయి.

**కథలోని నీతి:-**

మంద బలం కన్న బుద్ధి బలం గొప్పది.

www.msbadi.com

LIVEWORKSHEETS